## క్లుప్తంగా

### కాంగ్రెస్‌లో పలువురి చేరిక

మునగాల : మండల కేంద్రానికి చెందిన పలువురు బీఆర్‌ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొప్పుల జైపాల్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు నల్లపాటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి సోమవారం రాత్రి కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పద్మావతి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో పాలబిందెల నాగయ్య, మండవ చంద్రయ్య, రాంబాబు, సిరికొండ రామకృష్ణ, శ్రీను, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

### విద్యాదానం గొప్పది



విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న పశ్య పద్మ

హుజూర్‌నగర్ : సమాజంలో విద్యాదానం గొప్పదని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ అన్నారు. హుజూర్‌నగర్‌లోని శివాలయం వీధిలో ఇటీవల ఇళ్లలోకి వరదనీరు చేరి నిరుపేద విద్యార్థుల పాఠ్యపుస్తకాలు తడిశాయి. దీంతో సోమవారం దాతలు పూరే వెంకయ్య ఇందిర, సాయి తేజ, పాఠశాల హెచ్‌ఎం మల్లోజు శ్రీనివాసాచారి అంజలిలు ఇచ్చిన రూ.10 వేల ఆర్థిక సహకారంతో తెచ్చిన పాఠ్యపుస్తకాలను ఆమె విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో సామాజిక కార్యకర్త ఆకుల రాము, సీపీఐ నాయకులు ఎం.వెంకటేశ్వర్లు, కొప్పోజు సూర్యనారాయణ, కంబాల శ్రీనివాస్, గర్నె శ్రీను, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

### అంగన్‌వాడీ కేంద్రానికి రూ. 90 వేల విరాళం



టీచర్‌కు నగదు అందజేస్తున్న దాతలు

పాలకవీడు : మండలంలోని గుడుగుంట్లపాలెం గ్రామంలో గల అంగన్‌వాడీ కేంద్రానికి సోమవారం దాతలు రూ.90 వేల విరాళం అందజేశారు. చిన్నారుల అవసరాలకు గ్రామానికి చెందిన గోపు బాలకృష్ణ రూ.50 వేలు, పుట్టూరు నాగిరెడ్డి రూ.30 వేలు, కిష్టిపాటి లింగారెడ్డి రూ.10 వేల నగదు అందజేసినట్లు అంగన్‌వాడీ టీచర్ కళమ్మ తెలిపారు. చిన్నారుల అవసరాలకు విరాళం అందజేసిన వారికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో దాతల కుటుంబీకులు, గ్రామస్తులు, ఆశా కార్యకర్త పాల్గొన్నారు.

### ఖమ్మం వరద బాధితులకు రూ.30 వేలు ఆర్థికసాయం




మంత్రి కార్యాలయంలో నగదు అందజేస్తున్న యారవ సురేష్, తదితరులు

నేరేడుచర్ల : పట్టణానికి చెందిన సామాజికవేత్త యారవ సురేష్ ఆధ్వర్యంలో ఖమ్మం వరద బాధితుల కోసం నేరేడుచర్లలో సేకరించిన రూ.30 వేలను సోమవారం ఖమ్మంలోని మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు క్యాంపు కార్యాలయంలో ఆయన కుమారుడు తుమ్మల యుగేందర్‌కు అందజేశారు. ఆయన వెంట పేరబోయిన వీరయ్య, దొంతిరెడ్డి వెంకటరమణారెడ్డి, ఈగల సతీష్ తదితరులు ఉన్నారు

### సైబర్ మోసాలకు గురికావొద్దు

నేరేడుచర్ల : సైబర్ నేరగాళ్ల మోసాలకు గురికావొద్దని నేరేడుచర్ల ఎస్‌ఐ రవీందర్ అన్నారు. సోమవారం మున్సిపాలిటీలోని శ్రీవాణి ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో షీ టీమ్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలు, డ్రగ్స్, మత్తు మందులపై పోలీస్ కళాజాతా బృందం విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ.. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ, 8712686056 నంబర్లకు ఫోన్ చేయవచ్చన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సీతారాం రెడ్డి, ఏఎస్‌ఐ సైదులు, కళాజాతా బృందం ఇన్‌చార్జ్ మల్లయ్య, గోపయ్య, కృష్ణ, నాగార్జున, చారి, ఉపాధ్యాయులు ఉన్నారు.

### కమ్యూనిజం విస్తరణలో మావోది కీలక పాత్ర



మావో చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు

కోదాడరూరల్ : కమ్యూనిజాన్ని ప్రపంచ వ్యాప్తంగా విస్తరింపజేయడంలో మావో పాత్ర ఎంతో కీలకమైనదని అరుణోదయ జిల్లా అధ్యక్షుడు ఉదయగిరి అన్నారు. మావో 48వ వర్ధంతి సందర్భంగా సోమవారం కోదాడ పట్టణంలోని లాల్ బంగ్లాలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పీవైఎల్ జిల్లా నాయకులు కామళ్ల అనంతరామయ్య, కామళ్ల ప్రతాప్, విజయ్, వీరబాబు, కొండయ్య, మైసయ్య, నగేష్, సలీం, రవితేజ ఉన్నారు.

# కాళోజీ సేవలు మరువలేనివి



మునగాల : కాళోజీ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న గౌరీశంకర్, ఎంవీరెడ్డి తదితరులు



నడిగూడెం : కాళోజీ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఎంపీడీఓ ఇమామ్, తదితరులు



నేరేడుచర్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో..

మునగాల: ప్రజాకవి, పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు సాహిత్యానికి చేసిన సేవలు మరువలేనివని తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ సభ్యుడు, తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరి గౌరీశంకర్ అన్నారు. సోమవారం మునగాల మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయంలో నిర్వహించిన కాళోజీ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తొలుత కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ యాసకు , భాషకు జీవం పోసి ప్రజా ఉద్యమాలకు ఊపిరిలూదిన మహనీయుడు కాళోజీ నారాయణరావు అని పేర్కొన్నారు. కార్యక్రమంలో మునగాలకు చెందిన రిటైర్డ్ కలెక్టర్ ఎంవి.రెడ్డి, కేఆర్‌ఆర్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ అర్వపల్లి శంకర్, ప్రముఖ విద్యావేత్త పందిరి నాగిరెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు కందిబండ సత్యనారాయణ, ఉడుం కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఉప్పల యుగంధర్‌రెడ్డి, సీపీఐ నాయకుడు చిల్లంచర్ల ప్రభాకర్, గ్రంథాలయ శాఖ అధికారి దేవబత్తిని లలితాదేవి, సామాజిక కార్యకర్త గంధం సైదులు , రాజు, పవన్ పాల్గొన్నారు.

**మండల పరిషత్ కార్యాలయంలో..**

నడిగూడెం : మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో సోమవారం దివంగత ప్రజా కవి కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఎస్‌డీ.ఇమామ్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విజయనాయక్, ఎంపీఓ విజయకుమారి, మాజీ వైస్ ఎంపీపీ బడేటి వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

చిలుకూరు : మండలంలోని నారాయణపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ప్రముఖ కవి కాళోజీ నారాయణరావు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు గుజ్జుల నరసింహారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాల్లో..**

మోతె : మండల కేంద్రంలోని తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాల్లో సోమవారం ప్రజాకవి, ప్రముఖ రచయిత కాళోజీ నారాయణరావు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సంఘమిత్ర, ఎంపీడీఓ ఆంజనేయులు కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

**పానుగోడు జెడ్పీహెచ్‌ఎస్‌లో..**

గరిడేపల్లి : మండలంలోని పానుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం కాళోజీ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి ప్రధానోపాధ్యాయురాలు నర్సకుమారి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కట్ట శ్రీనివాస్, నిమ్మల శ్రీనివాస్, ముత్తినేని కోటేశ్వరరావు, రాంప్రసాద్, అరుణ తదితరులు పాల్గొన్నారు.

**ఘనంగా తెలుగు భాషా దినోత్సవం**

నేరేడుచర్ల : పద్మ విభూషణ్, తెలంగాణ వైతాళికుడు, ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవాన్ని సోమవారం నేరేడుచర్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు, ఉపాధ్యాయులు రషీద్‌ఖాన్, నర్సింహారావు, మాధవి, నాగమణి, ఆఫ్రీన్, వెంకటేశ్వర్లు, భానుమతి, బీకోజీ, రామ్మూర్తి, బాలు, శ్రీనివాస్‌రెడ్డి, లాలు సాహెబ్, విజయలక్ష్మి, సరస్వతి, వెంకటేశ్వర్లు ఉన్నారు.



చిలుకూరు : నారాయణపురం జెడ్పీహెచ్‌ఎస్‌లో..



గరిడేపల్లి : పానుగోడులో..



మోతె : నివాళులర్పిస్తున్న తహసీల్దార్ తదితరులు

# నీట మునిగిన 50 ఎకరాల వరి పంట



వెంకట్రాంపురంలో ఎర్రచెరువు ఎగువన వరదనీటిలో వరిపైర్లు

మునగాల : గత పక్షం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని వెంకట్రాంపురం శివారులో గల ఎర్రచెరువుకు వరదనీరు వచ్చి చేరడంతో చెరువు ఎగువన సాగు చేసిన 50 ఎకరాల వరిపైర్లు పూర్తిగా నీటిలో మునిగిపోయాయని బాధిత రైతులు తెలిపారు. పెన్‌పహాడ్ మండలంలోని గుంజలూరు, భక్తళాపురం, రంగయ్యగూడెం, ధర్మాపురం తదితర గ్రామాల్లో ఉన్న చెరువులు పూర్తిస్థాయిలో నిండి అలుగు పోస్తుండడంతో వచ్చే వరదనీరు వెంకట్రాంపురం ఎర్రచెరువుకు వచ్చి చేరుతోందని తెలిపారు. వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి సాగుచేసిన వరిపైరు నీట మునగడంతో తాము దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ శాఖ సిబ్బందితో సర్వే చేయించి తమకు నష్టపరిహారం అందేవిధంగా చర్యలు చేపట్టాలని రైతులు కోరారు.

# సాయుధ పోరాటంలో జిల్లాకు ప్రత్యేక స్థానం

హుజూర్‌నగర్ : తెలంగాణ సాయుధ పోరాటంలో సూర్యాపేట జిల్లాకు ఒక ప్రత్యేక స్థానం ఉందని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం స్థానిక హనుమాన్ లింగయ్య భవన్‌లో సీపీఐ పట్టణ సమితి విస్తృత కౌన్సిల్ సమావేశం మామిడి వెంకయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించనున్నట్లు చెప్పారు. ఉత్సవాల్లో భాగంగా తొలిరోజు చింతలపాలెంలో అమరవీరుల స్థూపం దగ్గర నుంచి జాతా బయలుదేరి హుజూర్‌నగర్‌లో చింతలపూడి రాములు స్థూపం వద్ద ముగుస్తుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర, జిల్లా, మండల, పట్టణ నాయకులు కొప్పోలు సూర్యనారాయణ, కంబాల శ్రీనివాస్, జడ శ్రీనివాస్, గుండు వెంకటేశ్వర్లు, దొంతగాని సత్యనారాయణ, యల్లావుల రమేష్, అమరారపు పున్నయ్య, గుండా రమేష్, జక్కుల రమేష్, సోమగాని కృష్ణ, జెడ వెంకన్న, చెన్నగాని సైదులు, వెంకటేశ్వర్లు, యల్లావుల ఉమ, చక్రాల స్టాలిన్, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

**వార్షికోత్సవాలను జయప్రదం చేయాలి**

మఠంపల్లి : జిల్లాలో ఈనెల 11 నుంచి 17 వరకు సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించబోయే 76వ తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవాలను జయప్రదం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి అమరారపు పున్నయ్య కోరారు. సోమవారం మఠంపల్లిలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆయన వెంట సీపీఐ మండల నాయకులు దాశరథి రామకృష్ణ, లాల్యా, కోటిరెడ్డి, తదితరులు ఉన్నారు.

# దోమల నివారణపై దృష్టి సారించాలి

- డిప్యూటీ డీఎంహెచ్‌ఓ నిరంజన్



బాలికల గురుకుల పాఠశాలలో పారిశుద్ధ్య పనులను పరిశీలిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌ఓ

నడిగూడెం : దోమల నివారణపై దృష్టి సారించాలని వైద్యారోగ్య శాఖ డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ నిరంజన్ కోరారు. సోమవారం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో పారిశుద్ధ్య చర్యలను ఆయన పరిశీలించి మాట్లాడారు. ప్రస్తుత వానాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పాఠశాల ఆవరణలో దోమల మందు పిచికారీ చేయాలని సూచించారు. ఆయన వెంట పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, సబ్ యూనిట్ అధికారి సురేందర్, డీపీఎంఓ అమర్‌కుమార్, స్థానిక పల్లె దవాఖానా వైద్యాధికారి డాక్టర్ హరినాథ్, హెల్త్ అసిస్టెంట్ కృష్ణమూర్తి, ఏఎన్‌ఎం సుజాత, ఆశా కార్యకర్తలు సునీత, లక్ష్మి ఉన్నారు.

**మానసిక ఆరోగ్యంపై అవగాహన**

నడిగూడెం : విద్యార్థులు మానసికంగా ఆరోగ్యంగా ఉండాలని స్థానిక పల్లె దవాఖానా వైద్యాధికారి హరినాథ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సాంఘిక బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులకు మానసిక ఆరోగ్యంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఏ.వెంకటేశ్వర్లు, ఏఎన్‌ఎంలు నాగలక్ష్మి, సుజాత, హెల్త్ అసిస్టెంట్ కృష్ణమూర్తి, విద్యార్థులు పాల్గొన్నారు.

**పరిసరాల పరిశుభ్రత పాటించాలి**

కోదాడరూరల్ : సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నందున ప్రతిఒక్కరూ వ్యక్తిగత శుభ్రత పాటించడంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆరోగ్య విస్తరణాధికారి సురేందర్ అన్నారు. సోమవారం నెమలిపురిలో గల బీసీ బాలుర గురుకుల పాఠశాలలో దోమల నివారణకు మందును స్ప్రే చేయించి మాట్లాడారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది అనంతలక్ష్మి, కార్యదర్శి వెంకటేశ్వర్లు, యాతాకుల మధుబాబు, మీనాకుమారి, లింగయ్య ఉన్నారు.

# ఆస్పత్రిలో సమస్యలు పరిష్కరించాలని ఆందోళన



ఆందోళన చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

నడిగూడెం : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీఆర్‌ఎస్ నాయకులు సోమవారం ఆస్పత్రి ఎదుట ఆందోళన చేపట్టారు. ఆస్పత్రిని సందర్శించి సూపరింటెండెంట్ విద్యాసాగర్‌తో సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఆసుపత్రిని 30 పడకల ఆసుపత్రిగా కేవలం కాగితాలపైనే చూపిస్తున్నారని కానీ ఆసుపత్రిలో ల్యాబ్ టెక్నీషియన్ లేక రోగులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల సమన్వయ కమిటీ కన్వీనర్ అనంతుల ఆంజనేయులు, చాకిరాల మాజీ సర్పంచ్ యాతాకుల వీరస్వామి, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ.జలీల్, నాయకులు భోనగిరి ఉపేందర్, శ్రీను, వెంకటేశ్వర్లు, శ్రీను, ఉపేందర్, గుర్వయ్య, గురుస్వామి పాల్గొన్నారు.

### సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించడంలో ప్రభుత్వం విఫలం

మేళ్లచెరువు : సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని సీపీఎం మండల కార్యదర్శి వట్టెపు సైదులు ఆరోపించారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. గ్రామాల్లో సీజనల్ వ్యాధులతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నా ఆరోగ్య కేంద్రంలో సరైన వైద్యం, మందులు లభించడం లేదని ఆరోపించారు. ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రుల్లో సౌకర్యాలతో పాటు వైద్యం అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించాలన్నారు. అనంతరం మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్‌కు వినతిపత్రం అందించారు. మండల కమిటీ సభ్యుడు గుండు సైదులు, ఖాసీం, వెంకటేశ్వర్లు, సైదా, జానయ్య, శ్రీను పాల్గొన్నారు.



పీహెచ్‌సీ ఎదుట నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

# గణేశ్ ఉత్సవాలను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలి

- కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి



కోదాడ : శాంతి సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

కోదాడ : భక్తులు గణేశ్ ఉత్సవాలను శాంతియుతంగా, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి కోరారు. సోమవారం కోదాడలో జరిగిన అఖిల పక్ష శాంతి సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రశాంతతకు మారుపేరైనా కోదాడను ఇతర పట్టణాలకు ఆదర్శంగా నిలపడానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. కోదాడ డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వివిధ పార్టీల నాయకులు, యువజన సంఘాల సభ్యులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

**సాయం అందజేతలో నిర్లక్ష్యం వహించొద్దు**

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఇబ్బంది పడుతున్న ప్రజలకు ప్రభుత్వ పరంగా అందాల్సిన సాయం వెంటనే అందించాలని, ఈ విషయంలో నిర్లక్ష్యం వహించవద్దని ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి కోరారు. సోమవారం కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాఆరు. కార్యక్రమంలో కోదాడ ఆర్డీఓ సూర్యానారాయణ, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**అదనపు తరగతి గదులు కేటాయించాలి**

కోదాడలోని కేఆర్‌ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తరగతి గదులు కొరత ఉందని, అదనపు తరగతి గదులను మంజూరు చేయించాలని, ప్రస్తుత భవనంలో కొన్ని మరమ్మతులు చేయించాలని కళాశాల ప్రిన్సిపాల్ రమణారెడ్డి ఆధ్వర్యంలో అధ్యాపక బృందం సోమవారం ఎమ్మెల్యే పద్మావతిని క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందించారు. కళాశాల సమీపంలో ఉన్న ఎస్సీ బాలికల వసతి గృహాన్ని వినియోగంలోకి తీసుకురావడంతో పాటు డిగ్రీ కళాశాల ఆవరణలో బీసీ బాలికల వసతి గృహాన్ని నిర్మిస్తే బాలికలకు సౌకర్యంగా ఉంటుందని ఆమెకు వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు పిచ్చిరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, దోనకుండ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

**కృష్ణకుమారి మృతి కాంగ్రెస్‌కు తీరని లోటు**

కోదాడరూరల్ : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మందలపు శేషు భార్య కోదాడ తాజా మాజీ జెడ్పీటీసీ మందలపు కృష్ణకుమారి నాలుగు రోజుల క్రితం జ్వరంతో మృతి చెందారు. కోదాడ పట్టణంలోని వారి నివాసానికి సోమవారం ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి వెళ్లి కృష్ణకుమారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. కృష్ణకుమారి తనకు అత్యంత ఆప్తురాలని, ఆమె మృతి వ్యక్తిగతంగా తనతో పాటు కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

# విజయవంతంగా నిర్వహించుకోవాలి



మాట్లాడుతున్న ఆర్డీఓ శ్రీనివాసులు

హుజూర్‌నగర్ : వినాయక చవితి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించుకోవాలని ఆర్డీఓ శ్రీనివాసులు, డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి అన్నారు. సోమవారం హుజూర్‌నగర్‌లోని టౌన్ హాల్‌లో నిర్వహించిన శాంతి సమావేశంలో వారు మాట్లాడారు. ఉత్సవాలను సాంప్రదాయబద్ధంగా, శాంతి, సామరస్యపూర్వక వాతావరణంలో నిర్వహించాలని చెప్పారు. గణనాథులను చింతలపాలెం మండలంలోని వజినేపల్లి, మఠంపల్లి మండలం మట్టపల్లి, పాలకవీడు మండలంలోని మహంకాళీగూడెం, నేరేడుచర్ల మండలంలోని చిల్లేపల్లి వద్ద కృష్ణానదిలో నిమజ్జనం చేయాలని వారు తెలిపారు. కార్యక్రమంలో విద్యుత్ డీఈ వెంకటక్రిష్టయ్య, సీఐ చరమందరాజు, ప్రజాప్రతినిధులు, వివిద శాఖల మండల అధికారులు, గణేష్ మండపాల నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు అండగా ఉంటాం



కోదాడరూరల్ : దుప్పట్లు పంపిణీ చేస్తున్న వీరనారాయణ మిత్ర మండలి సభ్యులు



కోదాడరూరల్ : వరద బాధితులకు సరుకులు పంపిణీ చేస్తున్న ఫౌండేషన్ చైర్మన్ కవితారెడ్డి



అనంతగిరి : గోండ్రియాలలో వరద బాధితులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న దాతలు

కోదాడరూరల్ : మండలంలోని పలు గ్రామాల్లో వరద ముంపుకు గురైన బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని సర్వేజన ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్‌పర్సన్ బండారు కవితాఅమరేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కూచిపూడిలో వరద బాధిత కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, పుల్లారావు, బాలరాజు, శ్రీనాథ్, అచ్యుతరావు తదితరులు ఉన్నారు.

**వరద బాధితులకు దుప్పట్లు పంపిణీ**

కోదాడరూరల్ : మండలంలో వరద ముంపుకు గురై తీవ్రంగా నష్టపోయిన కూచిపూడిలో 250 మంది బాధిత కుటుంబాలకు మెట్టు వీరనారాయణ మిత్ర మండలి ఆధ్వర్యంలో సోమవారం దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శెట్టి సురేష్, మెట్టు పుల్లయ్య, రాజ్యం, సుధాకర్, ప్రసాద్, త్రివేణి, నాగేంద్రబాబు రాజశేఖర్, రమేష్, సుందర్‌రావు తదితరులు ఉన్నారు.

అనంతగిరి : మండలంలోని గోండ్రియాలలో వరద బాధితులకు గ్రామానికి చెందిన దాతలు సోమవారం దుప్పట్లను పంపిణీ చేశారు. దాతలు చుంచు గురవయ్య, చుంచు వెంకటేశ్వరరావు, చుంచు మురళీ కృష్ణలు వారి తల్లి చుంచు నర్సమ్మ జ్ఞాపకార్థం వరద బాధితులకు దుప్పట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఆలయ కమిటీ మాజీ చైర్‌పర్సన్ చుంచు లక్ష్మి, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

# వైభవంగా వినాయక చవితి నవరాత్రోత్సవాలు

కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో గణేశ్ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. సోమవారం భక్తులు గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. పలుచోట్ల అన్నదానం చేశారు. మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి క్షేత్రం వద్ద కృష్ణానదిలో పలువురు భక్తులు వినాయకులను నిమజ్జనం చేశారు. పోలీసులు బందోబస్తు నిర్వహించారు. - సాక్షి నెట్‌వర్క్



హుజూర్‌నగర్ : పులిచింతల ప్రాజెక్టులోని పవర్ ప్లాంటు వద్ద ప్రతిష్ఠించిన వినాయకుడికి పూజలు చేస్తున్న జెన్‌కో ఎస్‌ఈ దేశ్యానాయక్, ఇంజనీర్లు



కోదాడరూరల్ : గుడిబండలో తోపుడు బండిపై గణనాథుడిని నిమజ్జనానికి తీసుకెళ్తున్న చిన్నారులు



మఠంపల్లి : మట్టపల్లి వద్ద క్రిష్ణానదిలో వినాయకులను నిమజ్జనం చేస్తున్న భక్తులు



హుజూర్‌నగర్ : పూజల్లో పాల్గొన్న యరగాని నాగన్న, భక్తులు

### ఉత్తమ్ దంపతులపై ఆరోపణలు మానుకోవాలి

కోదాడ : ఎనిమిది నెలల కాలంలోనే రాష్ట్రంలో ఏ నియోజకవర్గానికి రానన్ని నిధులు తీసుకొచ్చి కోదాడను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఉత్తమ్ దంపతులపై అనవసరపు ఆరోపణలు చేయడం మానుకోవాలని కోదాడ కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. సోమవారం కోదాడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నియోజకవర్గంలో ఇటీవల కురిసన భారీ వర్షాలకు ఇళ్లు మునిగి, పంటలు దెబ్బతిని ఇబ్బంది పడుతున్న ప్రజలకు నష్టపరిహారం అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. బాధితులందరికీ నిత్యావసర సరుకులు అందజేశామని తెలిపారు. కార్యక్రమంలో చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, వంగవేటి రామారావు, సామినేని ప్రమీల, కందుల కోటేశ్వరరావు, చందు నాగేశ్వరరావు, గంధం యాదగిరి పాల్గొన్నారు.

## సంక్షిప్త సమాచారం

**తడిచిన రేషన్ బియ్యం**

హుజూర్‌నగర్: ఇటీవల కురుస్తున్న వర్షాలకు హుజూర్‌నగర్ దద్దనాల చెరువు కాలనీలోని 32వ రేషన్ దుకాణంలో రేషన్ బియ్యం తడిచిపోయాయి. వర్షపునీరు షాపులోకి చేరడంతో దాదాపు 30 క్వింటాళ్ల బియ్యం తడిచినట్లు డీలర్ సంధ్యారాణి తెలిపారు.

**సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత**

హుజూర్‌నగర్ : పట్టణానికి చెందిన కోడి రాములుకు మంజూరైన రూ.32,500ల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మున్సిపల్ వైస్‌చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి సోమవారం మంత్రి ఉత్తమ్ క్యాంపు కార్యాలయంలో అందజేశారు. నాయకులు సులువ చంద్రశేఖర్, వేముల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజల సౌకర్యార్థం బ్రిడ్జి నిర్మించాలి**

గరిడేపల్లి : మండలంలోని కల్మలచెరువు గ్రామ పంచాయతీ పరిధిలో గల గంగానగర్‌లో పివ్యానాయక్ గండిని పూడ్చి రైతుల సౌకర్యార్థం అక్కడ బ్రిడ్జి నిర్మించాలని సర్వారం పీఏసీఎస్ చైర్మన్ వీరంరెడ్డి శంభిరెడ్డి అన్నారు. సోమవారం రైతులతో కలిసి ఆ ప్రాంతాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. మాజీ ఎంపీటీసీ వెంకట్రామ్‌నాయక్, నరేందర్‌నాయక్, బచ్చలకూరి కోటయ్య, రైతులు లచ్చి రామ్‌నాయక్, అచ్చిత్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**మట్టపల్లిలో నారసింహునికి నిత్య కల్యాణం**

మఠంపల్లి : మట్టపల్లి క్షేత్రంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీ నరసింహస్వామి నిత్యకల్యాణాన్ని అర్చకులు సోమవారం వైభవంగా నిర్వహించారు. శ్రీస్వామి అమ్మవార్లను నూతన పట్టువస్త్రాలతో వధూవరులుగా అలంకరించి ఎదుర్కోళ్ల మహోత్సవం, మాంగల్యధారణ, తలంబ్రాల మహోత్సవంతో కల్యాణతంతును పూర్తిగావించారు. అదేవిధంగా క్షేత్రంలోని శివాలయంలో గల శ్రీపార్వతీ రామలింగేశ్వరస్వామికి ఏకాదశ రుద్రాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, ఈఓ నవీన్‌కుమార్, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.